విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

‘క్రికెట్’ విజేతలకు నగదు బహుమతి

విశాలాంధ్ర-రాచర్ల : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా గత వారం రోజులుగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. 18 టీమ్‌లు పాల్గొన్నాయి. మోడల్ స్కూల్ దగ్గర క్రీడా మైదానంలో పోటీలు నిర్వహించారు. డాక్టర్ ఆదాము టీమ్, రాచర్ల టీమ్ ఫైనల్ పోరులో తలపడగా డాక్టర్ ఆదాము టీమ్ 5 వికెట్ల తేడాతో రాచర్ల జట్టు పై విజయం సాధించి విన్నర్‌గా నిలిచింది. రాచర్ల రన్నర్‌గా నిలిచారు. మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి చేతుల మీదుగా రూ.15,000, రూ.10,000 నగదు అందచేశారు. నిర్వాహకులైన రాచర్ల అశోక్ కుమార్, పవన్‌ను అభినందించారు.తదనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కటికె యోగానంద్, గోపిరెడ్డి జీవనేశ్వరరెడ్డి, నల్లబోతుల శ్రీనివాసులు, యమా సంజయ్, గోమాసాని రహమతుళ్ళ, షేక్ మహబూబ్ భాష, మూల వెంకటరామిరెడ్డి, సైదుమియా, వీరాచారి, చల్ల రామకృష్ణ, గంగరాజు, రసూల్, దూదేకుల నబీ రసూల్, షైక్ మున్నా, ఎల్లా కృష్ణ, కళ్యాణ్‌రెడ్డి, దివాకర్, మాదరి మనోహర్, బొట్టే జానీ, ఆలమూరి రంగస్వామి, జకరయ్య పాల్గొన్నారు.

అనాథలకు నిత్య భోజన సదుపాయం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : హోంగార్డ్ చెన్నుపల్లి కాశయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిత్య భోజన సదుపాయం కల్పించారు. అనాథలు, వృద్ధులకు “నేనున్నాను” అంటూ షేక్ రిహానాభాను మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నాయకురాలు ఆర్థిక సహాయ సహకారాలతో భోజన వసతి ఏర్పాటు చేశారు. దాతలు సహాయ సహకారాలతో భవిష్యత్తులో మరెన్నో సేవ కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెన్నుపల్లి తెలిపారు. దాతలు 9603580633 నెంబర్‌ని సంప్రదించాలని కోరారు. రిహానాభాను, పటాన్ కురస, పటాన్ ఆఫ్ నాన్ ఖాన్ పాల్గొన్నారు.

పత్రికా రంగంలో విశాలాంధ్రది ప్రత్యేక పాత్ర

విశాలాంధ్ర-వెలిగండ్ల : పత్రికా రంగంలో విశాలాంధ్రది ప్రత్యేక పాత్రని టీడీపీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, యద్దనపూడి సల్మాన్ రాజ్ అన్నారు. స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో ఆదివారం విశాలాంధ్ర 2023 నూతన క్యాలెండర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికా రంగంలో విశాలంధ్రకు ప్రత్యేకమైన స్థానం ఉందని ఎన్ని పత్రికలు ఉన్నప్పటికీ జరగని ముద్ర ఈ పత్రిక ఉందని అన్నారు. అనంతరం పత్రికకు సహాయ సహకారాలు అందిస్తున్న నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు చందా బాలకాశిరెడ్డి, బండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బర్లీ పొగాకుతో అధిక దిగుబడి

విశాలాంధ్ర-యద్దనపూడి : బర్లీ పొగాకుపై రైతులు అధిక దిగుబడిన సాధించవచ్చని టిఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషు మాధవ్ అన్నారు. అనంతవరం గ్రామంలో కేంద్ర పొగాకు పరిశోధన సంస్థ బృందం జిపిఐ కంపెనీ సంయుక్తంగా హెచ్‌డిబీఆర్‌జి పండించే ప్రాంతాలను ఆదివారం సందర్శించింది. అనంతవరంలో గాడ్ ఫ్రైఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ రైతులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సదస్సులో మాగంటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్డి పి ఆర్ జి విదేశాల ఎగుమతి, వ్యాపార వాణిజ్య, సంతరించుకుంటుందని అన్నారు. విస్తృతంగా పరిశోధన చేసి రైతులకు మెరుగైన వంగడాలను అందజేసే పద్ధతులను సిఫారసు చేస్తామని తెలియజేశారు. పురుగుమందులకు బదులుగా సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని సూచించారు. కంపెనీ ప్రతినిధులు చంద్రశేఖర్, కంపెనీ మేనేజర్ రమేష్ రాజు, ఉమా మహేష్, కంపెనీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో ఆకాశాన ధరలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని మైనంపాడులో ఆదివారం టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు మాట్లాడుతూ వైసిపి పాలనలో నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోయాయని విమర్శించారు. పెట్రోలు డీజిల్ ధరలు సామాన్యులకు అందుబాటు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఆయన ప్రజలకు వివరించారు. ఆళ్ల ఆంజనేయులు, పెరుగు రాము, ఆళ్ళ బ్రహ్మయ్య, కాకర్ల యలమందయ్య , దావులూరి అనిల్ కుమార్ , ఆళ్ల శ్రీను, తిరుపతి స్వామి, పి నారాయణస్వామి చౌదరి ,నార్నె మాధవిలత, కొత్తపల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పక్షాన నిలిచేదే ‘విశాలాంధ్ర’

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రజా పక్షాన నిరంతరం పనిచేస్తున్న పత్రిక విశాలాంధ్ర అని జెడ్పిటిసి గుంటక తిరుపతరెడ్డి అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో విశాలాంధ్ర 2023 నూతన క్యాలెండర్‌ను ఆదివారం ఎంపీపీ దంపతులు రామణ మహాలక్ష్మి, తిరుపతిరెడ్డి ఆవిష్కరించారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, ప్రజ సమస్యలపై నిరంతరం అవగాహన కల్పిస్తూ ప్రభుత్వాన్ని మేలుకొలుపుతూ ముందుకెళుతున్న పత్రిక విశాలాంధ్రని అన్నారు. నాగూర్ యాదవ్, దేవ సహాయం, కాకర్ల వెంకటేశ్వర్లు, పోల్ల సుబ్రమణ్యం, చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి, యేలిక రమణయ్య, గోన జేమ్స్, సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, గజ్జల వెంకటరెడ్డిలను సన్మానించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మోటార్ సైకిల్ పై ఇంటికి వెళ్తూ మార్గమధ్యంలోని డివైడర్ను ఢీకొండంతో శుక్రవారం రాత్రి జరిగిన సంఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆ వ్యక్తిని దోర్నాల వైద్యశాల చికిత్స నిర్వహించి, మెరుగైన వైద్య సేవల కోసం మార్కాపురం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. తిమ్మాపురం గ్రామానికి చెందిన జడ్డ కిరణ్ కుమార్ (27) విధి నిర్వహణలో తన పని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలోని గిరిజన స్టోర్ సమీపంలో డివైడర్ ఢీకొనడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అటల్‌కు ఘన నివాళి

శాలాంధ్ర-పెద్దదోర్నాల : మాజీ ప్రధాని అటల్ బిహారీవాజ్‌పాయ్ జయంతి ఆదివారం స్థానిక శివసదనంలో బిజెపి దోర్నాల మండల కన్వీనర్ సురవరం గంది వీరారెడ్డి ఆయన చిత్ర పటానికి పూల మాలల వేసి నివాళులు అర్పించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి, బిజెపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ ఖాసిం పీరా, కిసాన్ మండల అధ్యక్షులు అంబటి అల్లురెడ్డి వాజ్పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

క్రీస్తు మార్గం... శాంతికి చిహ్నం

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పెద్దారవీడు : క్రీస్తు మార్గమే ప్రపంచ జీవన శాంతి మార్గమని పాస్టర్ పొట్టపొట్టి సల్మాన్ రాజ్ సూచించారు. మండలంలో ఆదివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. సుంకేసులలో ఆశ వర్కర్ భూతపాటి అన్నమ్మ ఆధ్వర్యంలో వితంతువులకు 70 చీరలు సర్పంచి గుడ్డెపోగు రమేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. భూతపాటి రవి పాల్గొన్నారు.

టంగుటూరు మండలం...

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో విశ్వాసులు యేసు ప్రభువును ఆరాధించారు. ఎరుషలేము క్రైస్తవ ప్రార్థన మందిరంలో విశ్వాసులకు సంఘ పెద్ద గర్నిపూడి సాంబయ్య క్రీస్తు జన్మ విధానం పునరుద్ధానం ఆయన ఈ లోకానికి రావలసిన అవసరం గురించి వివరించారు. వేణుమాల బాలకోటయ్య, కొమ్ము బాలకోటయ్య, తలారి విక్టర్ విశ్వాసులు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి విశ్వాసులకు పంచిపెట్టారు.

మార్కాపురం

తాళ్లూరు

వెలిగండ్ల

తాళ్లూరులో...

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం క్రిస్టియన్ సోదరులు క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చర్చిలు సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించారు. కొత్తపాలెం, మల్కాపురం, కొర్రపాటి వారి పాలెం, శివరామపురం, విఠలాపురం, రమణాలవారిపాలెం ,దారం వారి పాలెం, తూర్పు గంగవరం, లింగాలపాడు, మాధవరం, బెల్లంకొండ వారి పాలెం, దోసకాయలపాడు, లక్కవరం, తోట వెంగన్నపాలెం, నాగం బొట్ల వారి పాలెం, వెలుగు వారి పాలెం, అయ్యల పాలెం, బొద్ధి కూరపాడు, చింతలపాలెం తదితర గ్రామాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ కేకులను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ అందరికీ పంచి పెట్టారు.

దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్, దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, తాళ్లూరు మండల వైసిపి ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల వైసీపీ కన్వీనర్ దర్శి మాజీ ఏఎంసీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు యిడమ కంటి వెంకటేశ్వర రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా, మాజీ ఎంపీపీలు పి మధుసూదన్‌రెడ్డి, గోళ్లపాటి మోషే, కోట రామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

కొనకనమిట్ల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని షాలోన్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ కోలా రవికుమార్ ఎదురు రాళ్లపాడు చర్చిలో పాస్టర్ కిషోర్ కుమార్ , తువ్వపాడుబిలీవర్స్ చర్చిలో పాస్టర్ నాగ ప్రసాద్ , సిద్దవరం చర్చిలో పాస్టర్ రాజారావు , గొట్లగట్టు చర్చిలో కాశిరెడ్డి, పెదారికట్ల ఆర్.సి.యం చర్చిలో ఫాదర్ చిన్నారికట్ల, ఇరుసల గుండం నాగరాజు, కుంట గార్లదిన్నె చినమన గుండం గ్రామాల్లో చర్చిలలో సంఘ కాపరులుక్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. క్రీస్తు పుట్టుక తెలియజేసే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

పెద్దారవీడులో

టంగుటూరు

తాళ్లూరులో

సంతనూతలపాడు

యద్దనపూడి

బేస్తవారిపేట

పీసీపల్లి...

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలో క్రిస్మస్ వేడుకలు క్రైస్తవ సోదరులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ ముఖ్య ఉద్దేశాన్ని పాస్టర్లు ప్రజలకు తెలియజేశారు. ఈర్ష ద్వేషం అసూయను వదిలి ప్రేమ శాంతి కలిగి జీవించాలని తెలియజేశారు. క్రీస్తు జననం గురించి ప్రత్యేక నాటకాలు ప్రదర్శించారు.

సంతనూతలపాడు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతల పాడు లోని వడ్డెరపాలెం వద్ద గల కవనెంట్ చర్చిలో క్రిస్మస్ కేకును మండల వైసీపీ కన్వీనర్ దుంపాచెంచిరెడ్డి కేక్ కట్ చేశారు. పాస్టర్ టీ యాకోబు మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు విలియమ్స్ ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. జడ్పిటిసి దుంపా రమణమ్మ వైస్ ఎంపీపీ టీ రాగమ్మ,రాంకూరి నెహెమియా , కే సుబ్బారావు జి ప్రసాద్ కే సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

యద్దనపూడి...

విశాలాంధ్ర-యద్దనపూడి : ఏసుక్రీస్తు బోధనలు సన్మార్గాన్ని సూచిస్తాయని పాస్టర్ సలగల శ్రీనివాసరావు, కే కిషోర్, వి.స్టాన్లీ జోన్స్ అన్నారు. మండలంలోని సూరవరపుపల్లె, యనమదల, యద్దనపూడి, పూనూరు గ్రామాలల్లో క్రిస్మస్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మందిరాల్లో ఏసుక్రీస్తు శాంతి సందేశాలను వివరించారు. కేక్ కట్ చేసి అందరూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్షమ, దయ క్రీస్తు మార్గమని పలువురు అన్నారు. చర్చిలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

బేస్తవారిపేట...

విశాలాంధ్ర-బేస్తవారిపేట: క్రిస్మస్ పర్వదిన వేడుకలను ఆదివారం మండలంలోని క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బిలీవర్స్ ఈస్టన్ చర్చిలో ఫాదర్ జాన్ రంగయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కొండెపోగు సామ్యూల్, దాదేపోగు ప్రసాద్, అగస్టిన్, అజయ్ రాజేష్, కత్తి రవి పాల్గొన్నారు.

చీరాలలో...

విశాలాంధ్ర-చీరాల : పేదల ఎడల జాలి, దయ, కరుణ కలిగి ఉండటమే నిజమైన క్రిస్మస్ అని పాస్టర్లు అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రపంచ దేశాలు జరుపుకొనే పండుగ క్రిస్మస్ ఒక్కటేనని అన్నారు. ప్రతీ ఒక్కరు దేవుని యందు భయభక్తులు కలిగి ముందుకు సాగాలని సూచించారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. మహిళలు, యూత్ సభ్యులు, క్రైస్తవ సోదరి, సోదరులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మార్కాపురం ...

విశాలాంధ్ర-మార్కాపురం : పవిత్ర క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవ సోదరులు ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలన్ని రంగు రంగుల దీపాలతో కళ కళ లాడాయి. క్రైస్తవ సోదరులందరు శనివారం అర్ధరాత్రి నుండి చర్చిలకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి, టిడిపి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ యమ్ షంషీర్ అలీభేగ్, వెన్నా హనుమారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాల మురళిక్రిష్ణ, టీడీపీ వాణిజ్య కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, వైసీపీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె.ఇస్మాయిల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డివి.కృష్ణారెడ్డి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి శాసనాల వీర బ్రహ్మం, నియోజకవర్గ సీపీఐ సెక్రటరీ అందె నాసరయ్య, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, సిపిఎం సెక్రటరీ డి.సోమయ్య, పైడిమర్రి శ్రీనివాసరావులు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

వెలిగండ్ల...

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని క్రైస్తవ ప్రార్థనా మందిరాలలో క్రిస్మస్ వేడుకలు క్రైస్తవ సోదరులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ ముఖ్య ఉద్దేశాన్ని పాస్టర్లు ప్రజలకు తెలియజేశారు. క్రీస్తు మార్గంలో నడవాలని శాంతి, కరుణ, దయ, ప్రేమ కలిగి జీవించాలని అన్నారు. మహిళలకు చిన్నారులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి క్రీస్తు జననం గురించి ప్రత్యేక నాటకాలు ప్రదర్శించారు.

టీఎన్‌టీయూసీ...

టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.మస్తానయ్య ఆధ్వర్యంలో శనివారం రాత్రి పట్టణంలోని భగత్ సింగ్ కాలనీలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. 75 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దూదేకుల మస్తానయ్య ప్రార్థనలు జరిపారు. అనంతరం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

క్రీస్తు జననం ప్రపంచానికే ఆదర్శం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో అన్ని క్రైస్తవ దేవాలయాలలో ఆదివారం లోక రక్షకుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పులిపాడుఓఫీర్ మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ (ఓ.ఎం.ఐ) అగాపే సంపూర్ణ సువార్త సంఘం (ఏఎఫ్‌జిసి) ఓఫీర్ మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు అద్దంకి రంజిత్ ఓఫీర్ ఆధ్వర్యంలో ప్రార్థన లు నిర్వహించారు. ప్రేమ, కరుణ, క్షమాపణ అనే మంచి లక్షణాలను అలవర్చుకుని మంచిని పెంచిన ఏసు మార్గంలో నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. తండా సర్పంచి జె చిన్నా నాయక్ మాట్లాడుతూ ఏసుప్రభు ఈ లోకానికి వచ్చిన విధానాన్ని ఆయన పుట్టుకను ఆయన మరణాన్ని ఆయన పునర్ధాన్ని విశ్వాసులకు వివరించారు. డి స్వామి నాయక్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి రక్షణకు క్రీస్తు జన్మించారని అన్నారు. చిన్న ఉల్లగల్లుతెలుగు బాప్టిస్ట్ చర్చి ఫాదర్లు డేవిడ్ హార్సన్. క్రాంతి కుమార్ మాట్లాడుతూ, యేసు ప్రేమ తనను సిశిలువ చేసిన వారిని క్షమించమని ప్రార్థన చేసిన సహనమూర్తి తారతమ్య భేదాలు లేకుండా అందర్నీ ప్రేమించిన ఆయన అందరికీ ప్రభువు అని అన్నారు. ముండ్లమూరు ఇమ్మానియేల్ ప్రార్థన మందిరం పాస్టర్ టీ యేసు దాసు మాట్లాడుతూ,ప్రతి ఒక్కరు ఇతరులతో ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని భక్తులకు సూచించారు. కవనెంట్ చర్చి పాస్టర్ టీ ఇమ్మానుయేల్ మాట్లాడుతూ మంచి నడవడికతో ప్రేమ ఆప్యాయత దయాగుణం పెంపొందించుకోవాలన్నారు. భరతనాట్యం పోటీలు నిర్వహించారు. 2022లో మార్కాపురంలో జరిగిన భరతనాట్యం పోటీలలో దర్శికి చెందిన ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్ ఎస్.కె రూహి అమ్మ అవార్డు అందుకున్నారు.

ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-పామూ రు : స్థానిక కందుకూరు రోడ్డులో పట్టణ ముస్లిం సంక్షేమ సంఘం నూతన కార్యాలయమును ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి, సమస్యల పరిష్కారమునకు నూతన కార్యాలయం ఉపయోగపడే విధముగా ఉంటుందని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షులు షేక్ అహ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు పటాన్ సర్దార్ ఖాన్ మరియు ప్రకాశం జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు షేక్ కరిముల్లా సతనూతలపాడు ఎంప్లాయిస్ అధ్యక్షులు ఎస్ఎ రహీం ఒంగోలు పట్టణ ఎంప్లాయిస్ ఉపాధ్యక్షులు షేక్ జాఫర్ జిలాని చీమకుర్తి ఎంప్లాయిస్ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా ప్రకాశం జిల్లా యూత్ అధ్యక్షులు ఎస్ ఎం రహిమాన్ షేక్ బాషా కనిగిరి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు షేక్ హాజీ గౌస్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ హుస్సేన్ ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ రషీద్ మరియు మండల కమిటీ గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ భాషా (ఖాజీ)అధ్యక్షులు షేక్ సలీం ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని పామూరు పట్టణ గౌరవ అధ్యక్షులు షేక్ చాంద్ బాషా అధ్యక్షులు షేక్ ఖాదర్ భాషా(లిబర్టీ) షేక్ కలిముల్లా (ఆఫీసబ్) సయ్యద్ సుజాత్ అలీ (ఆఫీసబ్) షేక్ నాయబ్ రసూల్ షేక్ జిలాని మండల ఎంప్లాయిస్ గౌరవాధ్యక్షులు డా షేక్ మునీర్ ఎంప్లాయిస్ అధ్యక్షులు షేక్ రఫీ అహ్మద్ ఉపాధ్యక్షులు ఎస్డి మౌలాలి ప్రధాన కార్యదర్శి షేక్ షరీఫ్ టీచర్ మండల యూత్ గౌరవ అధ్యక్షులు షేక్ అబ్దుల్ యూత్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని మండల వర్కర్స్ గౌరవ అధ్యక్షులు షేక్ అలీసా అధ్యక్షులు షేక్ సుభాని ఉపాధ్యక్షులు షేక్ రఫీ ప్రధాన కార్యదర్శి షేక్ హుస్సేన్ షేక్ నజీర్ షేక్ నాయబ్ రసూల్ (ఎంఏటి)షేక్ ఖాజావలి షేక్ రహమతుల్లా మండల, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం జంగం గుంట్ల గ్రామ సమీపంలోని అమరావతి- అనంతపురం జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బళ్లారి మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన చిక్కేపల్లి నాగరాజుగా పోలీసులు గుర్తించారు. రైల్వేలో కాంట్రాక్ట్ బేసిక్ పై ఉద్యోగం చేస్తున్న నాగరాజు బళ్లారి నుంచి పిడుగురాళ్ల కు బైక్ పై వెళ్తుండగా రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న కంభం ఎస్సై నాగమలేశ్వరరావు దర్యాప్తు చేపట్టారు.

త్రిముఖ దుర్గాంబకు ‘ఆకుపాటి’ పూజలు

విశాలాంధ్ర-పామూరు : జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోనలో శ్రీ త్రిముఖ దుర్గాంబ దేవస్థానం నందు ఆదివారం పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ తన మిత్రబృందంతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సిబ్బంది మరియు ప్రధాన అర్చకులు ఆకుపాటి మిత్ర బృందాన్ని ఆలయం మర్యాదలతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రామయ్య, తాడిపత్రి మాలాద్రి రెడ్డి, పుప్పాల రామ్మూర్తి, బండి రమేష్, ఆవుల నారాయణ, అరవ లక్ష్మణ యాదవ్ పాల్గొన్నారు.

మస్తాన్ కుమార్తె నిశ్చితార్థానికి ఎంపీపీ



విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని కే అగ్రహారం సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్ కుమార్తె నిశ్చితార్థానికి ఆదివారం ఎంపీపీ కొండా బత్తిన మాధవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు సంప్రదాయ ప్రకారం నిశ్చితార్థాన్ని జరుపుకొనడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. అనంతరం ఇరువురిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పలనాటి వెంకటేశ్వరరెడ్డి పార్లమెంట్ ప్రచార కమిటీ అధికారి సిరిగిరి గోపాల్‌రెడ్డి భోగసంపాడు సర్పంచి బడుగు సత్య కుమార్ కొత్తపాలెం సర్పంచ్ మార్తాలావెంకటేశ్వర్లు కడియాల రమణయ్య బ్రహ్మారెడ్డి పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ



విశాలాంధ్ర-పెద్దదోర్నాల : క్రిస్మస్ పండగను పురస్కరించుకొని మండలంలోని దోర్నాల మండల కేంద్రంలో జీసస్ హీలింగ్ మినిస్ట్రీస్ సింగ ఎసన్న ఆధ్వర్యంలో ఆదివారం పండగ సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మందుగా కేకే కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ అందరికి నూతన క్యాలెండర్‌లు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రీసమస్ పండుగను పురస్కరించుకొని క్రిస్టియన్ సోదరులు అందరు ప్రతి ఒక్కరు దేవుని ఆరాధన చేయాలని తెలిపారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన రాక్ వెల్ పబ్లిక్ స్కూల్ అధినేత

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం డివిజన్ సబ్ కలెక్టర్ సెధు మాధవన్‌ను ఆర్డీవో కార్యాలయంలో పారిశ్రామిక వేత్త, ప్రముఖ రాక్ వెల్ పబ్లిక్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ వెన్నా పోలిరెడ్డి, కరస్పాండెంట్ వెన్నా నాగార్జునరెడ్డి మార్యాద పూర్వకంగా కలిశారు. స్కూల్ విశేషాలను సబ్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

మారుతీరావుకు డాక్టరేట్

విశాలాంధ్ర-శింగరాయకొండ: శింగరాయకొండకు చెందిన మెకానికల్ ఇంజనీర్ మార్తాటి మారుతీరావు డాక్టరేట్ సాధించారు. కావలిలోని ఇంజనీరింగ్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న మారుతీరావు ఇన్వెస్టిగేషన్ ఆన్ ఇన్ఫ్లుయెన్స్ ఆఫ్ బయోలాజికల్ క్వెన్సింగ్ మీడియం ఆన్ అల్యూమినియం 2585 అల్లాయ్ అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధన గ్రంథానికి ఈడాక్టరేట్ లభించినట్లు ఎఎన్‌యు రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ పి కిరణ్మయి ధృవీకరించారు. డాక్టర్ సుధీర్ పర్యవేక్షణలో ఈగ్రంథాన్ని పూర్తిచేసినట్లు మారుతీరావు తెలిపారు. ఈసందర్భంగా ఆయనను తోటి అధ్యాపకులు, బంధువులు అభినందించారు.

మనుధర్మశాస్త్రాన్ని విడనాడాలి



విశాలాంధ్ర-శింగరాయకొండ: భారతదేశ అభివృద్ధికి ఆటంకమైన మనుధర్మశాస్త్రాన్ని అంబేద్కర్ వాదులు, జైభీమ్‌పీపుల్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం స్టేషన్‌రోడ్డులో దహనం చేశారు. అంటరానితనం, కులవివక్షకు మూలకారణం మనుధర్మశాస్త్రమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జైభీమ్ పీపుల్స్ జాతీయ అధ్యక్షులు అంబటి కొండలరావు మాట్లాడుతూ ఈదేశంలో అసమానతలు పోవాలంటే మనుధర్మశాస్త్రాన్ని విడనాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి నాగేశ్వరరావు, అల్లు వెంకటేశ్వర్లు, రావినూతల చంద్రమాదిగ, కనపర్తి సింహాద్రి, సంకే కొండలరావు, మిడసల కోటయ్య, చుండూరి సుబ్బారావు, కిష్టయ్య, చొప్పర వెంకన్న, మహేంద్ర, పలువురు అంబేద్కర్‌వాదులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌ను కలిసిన గంగసాని

విశాలాంధ్ర-పామూరు : జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఇడుపులపాయలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసేందుకు ఆదివారం ఉదయం వెళ్తుండగా మార్గమధ్యలోని పామూరు జాతీయ రహదారి 565పై మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుసేన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా పరిషత్‌కు తనవంతు సహాయ సహకారాలు అందించాలని వెంకాయమ్మను హుసేన్‌రెడ్డి కోరారు. ఆమె సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనుల కోసం తన సహాయ సహకారాలు పామూరు మండలానికి అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, ఎం రామసుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర

ప్రకాశం, బాపట్ల జిల్లాలు

బాల్యం నుంచే ఆధ్యాత్మిక విలువలు పెంపొందించాలి

ఖుర్‌ఆన్ కంఠస్థ పోటీల విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-మార్కాపురం : యునైటెడ్ ఫోరం ఫర్ ఖురానిక్ స్టడీస్ అండ్ జమాఅతె ఇస్లామి హింద్ సంయుక్తంగా రాష్ట్రవ్యాప్త ఖుర్‌ఆన్ కంఠస్థ పోటీలలో భాగంగా ప్రకాశం జిల్లా సెమీ ఫైనల్ పోటీలు ఆదివారం పట్టణంలోని చిన్న మసీదు ఆవరణలో జరిగాయి. 150 మంది విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు. బుష్రా తబస్సుమ్, తాహీద్,షేక్ అల్వీన్ మొదటి విజేతలకు జమాఅతె ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు అష్రఫ్ అలీ, ఏ1 గ్లోబల్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ యమ్. షంషీర్ అలీబేగ్ చేతుల మీదుగా బహుమతులు అందజేసారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన షంషీర్ అలీబేగ్ మాట్లాడుతూ ఖుర్‌ఆన్ కంఠస్థ పోటీలు చిన్న పిల్లల్లో బాల్యం నుండే ఆధ్యాత్మిక విలువలు పెంపొందించడానికి ఇదొక సువర్ణ అవకాశం అని, సాంకేతిక పరికరాలైన మొబైల్ ఫోన్, ఇంటర్నెట్‌ల దుర్వినియోగం వలన నైతిక విలువల పతనవుతున్న తరుణంలో పిల్లలలో నైతికత చిన్న వయస్సు నుండే ఖుర్‌ఆన్‌తో అనుబంధం ఏర్పరిస్తే భవిష్యత్తులో ఒక గొప్ప ధార్మిక సమాజంలో భాగస్వామ్యం అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు అష్రఫ్ అలీ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా జమాఅతె ఇస్లామి హింద్ ఈ కార్యక్రమం నిర్వహిస్తోందని దివ్య ఖుర్‌ఆన్‌లో మానవుని అన్ని రంగాల యొక్క జీవన శైలి ఎలా ఉండాలో స్పష్టంగా తెలియ జేయటం జరిగిందని, ఇది కేవలం ముస్లిం సమాజం కొరకు మాత్రమే కాదనీ యావత్ మానవాళి కోసం దివ్య ఖుర్‌ఆన్ అవతరించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా మౌల్వీ మిన్నతుల్లా, హాఫీజ్ ఇస్మాయిల్, హాఫీజ్ అయ్యుబ్, మౌల్వీ అమీన్ ఉమ్రీ,మౌల్వీ బిలాల్ ఉమ్రీ, రఫీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జెఐ హెచ్ పట్టణ శాఖ అధ్యక్షులు మాలిక్ బాష, ఎస్ఐఓ, ఐవైఎం సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ సర్కార్‌ను గద్దెదించడమే లక్ష్యం: జీవీఎల్

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర ప్రజలను కష్టాలకు గురిచేస్తున్న వైసీపీ సర్కార్‌ను గద్దెదించడమే తమ లక్ష్యమని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జీవీఎల్ మాట్లాడుతూ వాజ్‌పేయి యుగపురుషుడు, గొప్ప దార్శనికుడని, ఫోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించిన ధీరుడని కొనియాడారు. వైసీపీ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారన్నారు. టీడీపీ అధికారంలోకి రావాలని ప్రజలెవ్వరూ అనుకోవడం లేదని, ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నా రని చెప్పారు. మూడున్నరేళ్ళుగా రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని ఆరోపించారు. ఐటీ రంగాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలిస్తే ఏపీలో ఉంటాం... ఓడితే హైదరాబాద్‌లో ఉంటాం అన్నట్లు పరిస్థితి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జూపుడి రంగరాజు, కాయితి సైదారెడ్డి, దారా సాంబయ్య, చందు సాంబశివరావు, మాగంటి సుధాకర్ యాదవ్, తాళ్ల వెంకటేష్ యాదవ్, అమ్మిశెట్టి ఆంజనేయులు, తోట రామకృష్ణ, రాచుమల్లు భాస్కర్, అప్పిశెట్టి రంగా, కుమార్ గౌడ్, గారపాటి పూర్ణ, పాలపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లు, రేషన్ కార్డులు రద్దు చేస్తే

ఉద్యమిస్తాం: సీపీఎం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పేదల సామాజిక పెన్షన్లు, రేషన్ కార్డులు అక్రమంగా రద్దు చేస్తే ఉద్యమిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు తెలిపారు. ఆదివారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అనర్హత పేరుతో జిల్లాలో 8 నుండి 10 వేల సామాజిక పెన్షన్లు రద్దు చేసేందుకు నోటీసులు జారీచేశారని, ప్రతి సచివాలయ పరిధిలో 20 పెన్షన్లు రద్దు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. ఒక వైపు పింఛన్ రూ.2500 నుండి రూ.2750లకు పెంచుతున్నట్లు ప్రకటించి మరో వైపు వివిధ కారణాలతో రద్దు చేయడమేమిటని ప్రశ్నించారు. 300 యూనిట్లకు పైన విద్యుత్ వాడకందారులు, 1000 చదరపు అడుగుల స్థలంలో ఇంటి నిర్మాణం, ఫోర్ వీలర్స్ వాహనం బాడుగకు త్రిప్పుకోవడా నికి కొన్నా, పెన్షన్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా పెట్రోలు, డీజిల్ వంట గ్యాస్, నిత్యజీవితావసర సరుకుల ధరలు పెరిగిపోయాయన్నారు. ఈ స్థితిలో పెన్షన్లు, కార్డులు రద్దు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, నగర కార్యదర్శి కె.నళినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడల అరుణ పతకాలను

ఆవిష్కరిద్దాం: సీపీఐ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : భారత కమ్యూనిస్ట్ పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్సవ వేడుక లను వాడవాడలు నిర్వహించా లని బాపట్ల జిల్లా సీపీఐ కార్యదర్శి పి. నాగాంజనే యులు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని కార్యాలయంలో ఆది వారం ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఏర్పాడిన భారత కమ్యూనిస్ట్ పార్టీ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను ఫణంగాపెట్టి బ్రిటిష్ పాలకులపై రాజీలేని పోరాటాలను నిర్వహించిన ఘనత కమ్యూనిస్టు పార్టీదేనన్నారు. స్వాతంత్ర్యం అనంతరం పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, దున్నే వానికే భూమి అన్న నినాదంతో అలుపెరుగని పోరాటాలను చేసి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారని నాగాంజనేయులు తెలిపారు. కార్మికుల శ్రమదోపిడికి వ్యతిరేకంగా ఉద్యమాలను చేపట్టి 8 గంటల పనిదినాన్ని సాధించుకున్నామన్నారు. చారిత్రక పోరాట నేపథ్యం కలి గిన పార్టీ 98వ ఆవిర్భావం దినోత్సవ వేడుకలను సోమ వారం జిల్లాలో ఎనిర్వహించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు గొట్టుముక్కల బాలాజీ, వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సాగర్ చేరుకున్న దైవదర్శన పాదయాత్ర

శ్రీ సంత్ సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-విజయపురిసౌత్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ప్రధానాలయ పునర్నిర్మాణం సజావుగా పూర్తయిన సందర్భంగా వైటిడిఎ డిప్యూటీ స్థపతి డా.జటావత్ మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో హాథిరామ్ బావ, బాలాజీ తిరుపతికి పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర ఈనెల 18వ తేదీన యాదగిరిగుట్టలో ప్రారంభమై 6 రోజుల పాటు కొనసాగి 7వ రోజు శనివారం విజయపురిసౌత్ సమీపంలోని సేవాలాల్ కీమాలాల్ జంక్షన్ వద్ద శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయానికి చేరుకోగానే ఆలయ ధర్మ కర్త కరంటోత్ పాండు నాయక్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాండు నాయక్ మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణం సజావుగా పూర్తయిన సందర్భంగా డాక్టర్ మోతిలాల్ స్థపతి పాదయాత్ర చేపట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం పాదయాత్ర మాచర్ల మీదుగా సాగింది. కార్యక్రమంలో సేవలాల్ మహరాజ్ ఆలయ అర్చకులు సబావత్ శ్రీను నాయక్, ఆచార్య పాదుకా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీమాన్ బ్రహ్మశ్రీ రామానుజ దాస, భక్తులు బాబులాల్ బావోజీ, నార్య బావోజీ, లచ్చు సాద్, రాజు, హతిరామ్ బావోజీ, మంష్తు బావోజీ, బాలోజీ, టీక్యా బావోజీ, నందు, తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. క్రిస్మస్ పర్వదినం సంద ర్భంగా ఆదివారం నిజాంపట్నం మండలంలో క్రిస్మస్ వేడుకలు క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే నూతన దుస్తులు ధరించి అయా గ్రామా ల్లోని చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన ఆవశ్యకతపై సందేశం ఇచ్చారు. నిజాంపట్నంలోని లైఫ్ వే ప్రార్థన మందిరం చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ, దయ, కరుణ, శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనల స్ఫూర్తితో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జెడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, ఎంపీటీసీ సభ్యులు నాజర్ ఖాన్, వైస్ ఎంపీపీ ఉన్నవ చంటి, పాస్టర్ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

వాక్యానుసారంగా జీవించాలి

విశాలాంధ్ర-మంగళగిరి: క్రీస్తు బోధనలను వాక్యం ద్వారా వినటం కాకుండా వాక్యా నుసారంగా జీవించాలని పాస్టర్ పలగాని తిమోతి సందేశమి చ్చారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మంగళగిరి నగరంలోని పార్క్ రోడ్డు 5వ లైన్ లో గల హోలీ లార్డ్ పెంతికోస్తు చర్చి నందు శనివారం రాత్రి, ఆదివారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి పాస్టర్ తిమోతి మాట్లాడుతూ క్రిస్మస్ అంటే క్రీస్తు ఆరాధన అని అన్నారు. క్రిస్మస్ పండగ జరుపుకుంటున్న వారిలో అనేక మందికి క్రిస్మస్ యొక్క ముఖ్య ఉద్దేశం తెలియదని చెప్పారు. క్రీస్తు ఈ లోకంలో జన్మించినప్పుడు కాదు మన హృదయాలలో జన్మించినప్పుడే నిజమైన సంతోషం అని అన్నారు. పాప బంధకాల నుండి విడిపించేందుకే యేసు క్రీస్తు ఈ లోకానికి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా క్యాండిల్ లైట్, గాయకులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.

బీసీలపై దాడులు హేయం

విశాలాంధ్ర-మాచర్ల : ప్రశాంతంగా ఉన్న పల్నా డులో టీడీపీ నాయకులు విధ్వంసాలకు పాల్ప డటం మంచిది కాదని పల్నాడు జిల్లా ఓబీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు గంజర్ల లక్ష్మి అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఈ నెల 16న మాచర్లలో వైసీపీ బీసీ నాయకులపై టీడీపీ నాయకులు కర్రలు, బండరాళ్లతో చేసిన దాడి దురదృష్టకరమన్నారు. ప్రజాభిమానంతో మాత్రమే గెలుపు సాధ్యమవుతుందని, దాడులు దౌర్జన్యాలతో కాదన్నారు.

ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన జాన్సన్

విశాలాంధ్ర-తెనాలి : తెలుగు సినీ వినీలాకాశంలో కథ, మాటలు, పాటల రచయితగా, నాటక రంగంలో కవి, నటుడు దర్శకుడుగా మోదుకూరి జాన్సన్ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని వక్తలు నివాళులర్పించారు. తెనాలి గాంధీనగర్‌లో బొల్లిముంత ఫౌండేషన్ హాలులో అభ్యుదయ కళా సమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, మోదు కూరి జాన్సన్ కల్చరల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జాన్సన్ 34వ వర్ధంతి సభను నిర్వహిం చారు. అరసం తెనాలి అధ్యక్షుడు కనపర్తి బెన్‌హర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మోదుకూరి జాన్సన్ కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటూరు కృష్ణ మాట్లాడుతూ మానవుడు - దాన వుడు అనగానే జాన్సన్ ప్రతిరూపం మన ముందు నిలుస్తుందన్నారు. నాటక రంగంలో నటనాలయం పేరు తలిస్తే జాన్సన్ గుర్తుకు వస్తారన్నారు. జాన్సన్ రచనల్లో సామాజిక చైతన్యం, సాంఘిక విప్లవం, కరుణ, దేశభక్తి, రైతుల పట్ల ప్రేమ, రాజకీయ చాతుర్యం కనిపిస్తాయన్నారు.

ఉపనిషత్తులు జ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-అద్దంకి: ఉపనిషత్తులు తాత్వికగ్రంథాలని, విశ్వాంతరాళంలో మనిషికి ఉండే స్థానాన్ని చర్చిస్తాయని, మనిషికి సరైన జ్ఞానాన్ని బోధిస్తాయని విశ్రాంత ఐపిఎస్ అధికారి సూరపరాజు వాసుదేవరావు అన్నారు. పట్టణంలోని రామశుశీల నిలయంలో ఆదివారం సృజన సాహిత్య సమావేశం జరిగింది. పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న వాసుదేవరావు మాట్లాడుతూ, మానవులు తమ పరిమిత తాత్వాన్ని దాటి శాశ్వతస్థితిని పొందాలని అందుకు ఉపయోగపడేవే ఉపనిషత్తులు అని తెలిపారు. సభానంతరం వాసుదేవరావును ఘనంగా సత్కరించారు. యు.దేవపాలన, అన్నమనేని వెంకట్రావు, చుండూరి మురళి, ధర్మవరపు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల కమిషన్

ప్రకాశం జిల్లా చైర్మన్‌గా జీవీ రెడ్డి

విశాలాంధ్ర-పెద్దారవీడు : జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ నియామకాలు ఆదివారం విజయవాడలో జరిగాయి. ప్రకాశం జిల్లా చైర్మన్‌గా జీవీ రెడ్డిని నియమించారు. ఈ మేరకు జాతీయ చైర్మన్ డాక్టర్ ఎంవిఎల్ నాగేశ్వరావు ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యఅతిథిగా కన్స్యూమర్ ఫారం రాష్ట్ర జడ్జ్ సూర్య భాస్కరం, జాతీయ నాయకులు, వివిధ రాష్ట్ర చైర్మన్లు పాల్గొన్నారు.

ఫ్యాషన్ షోరూమ్ ప్రారంభం

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని నెల్లూరు రోడ్డులో ఏర్పాటు చేసిన ఫ్యాషన్ షోరూమ్‌ను ఆదివారం వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభిరుచులకు తగినట్లుగా నాణ్యమైన బట్టలను మండల ప్రజలకు అందిస్తూ ఆదరాభిమానాలను పొంది వ్యాపార అభివృద్ధిని పెంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, వైస్ ఎంపీపీ షేక్ రషీద్,గట్ల విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, జాజం సునీల్, రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి పోకా నాయుడు బహిష్కరణ

విశాలాంధ్ర-పామూరు : తెలుగు విద్యార్థి మాజీ జిల్లా కార్యదర్శి పోక నాయుడును తెలుగుదేశం పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్టు ఆ పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి, టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఖాజా రహమతుల్లాలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున పై నాయకుల ఆదేశాల మేరకు పార్టీ నుండి తొలగించడం జరిగిందన్నారు.అతనితో టిడిపికి ఎలాంటి సంబంధం లేదు. ఫ్లెక్సీలలో అతని ఫోటోలువాడవద్దు, తను వేసే ఫ్లెక్సీలలో మీ ఫోటోలు ఇవ్వద్దని కార్యకర్తలకు, నాయకులకు వెంకటేశ్వర్లు, మాల్యాద్రి చౌదరిలు తెలిపారు. టిడిపి లోగోను ఉపయోగించుకొనుటకు పోక నాయుడికి అర్హత లేదన్నారు. ఎవరైనా పార్టీ నియమాలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు.

ఘనంగా వాజ్‌పేయ్ జయంతి

శాలాంధ్ర-గిద్దలూరు : బీజేపీ పట్టణ కార్యాలయంలో మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా మేధో కమిటీ మెంబర్ మల్లారెడ్డి, జిల్లా మాజీ సైనికుల కో కన్వీనర్ ఓబులేసు యాదవ్, పట్టణ జనరల్ సెక్రెటరీ మునగసూరి రామకృష్ణ,రూరల్ బీజేపీ అధ్యక్షుడు అంకిరెడ్డి, రూరల్ బీజేపీ ఉపాధ్యక్షుడు కోటిరెడ్డి, రూరల్ బీజేపీ అధ్యక్షుడు పాండు యాదవ్, రూరల్ బీజేపీ జనరల్ సెక్రెటరీ, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

విశాలాంధ్ర-గుం టూరు వైద్యం: సర్వ మానవ సమా నత్వం, సౌభ్రా తృత్వం, సహనం, శాంతి, ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ వంటి క్రీస్తు బోధనలు సకల మానవాళికి అనుసరణీయమని శాసనమండలి సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి, డిప్యూటీ మేయర్ సజీల, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్యతో కలిసి అప్పిరెడ్డి ఆదివారం గుంటూరు నగరంలోని పలు చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. నార్త్ ప్యారిస్, వెస్ట్ ప్యారిస్, కృపా మినిస్ట్రీస్‌లో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికై ఆయన ఏసయ్యను విశేషంగా ప్రార్థిం చారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ అల జడులు సృష్టించాలని, రాష్ట్రాన్ని అశాంతితో నింపాలని, దుష్ట శక్తులు దుర్మార్గపు ఆలోచన చేస్తున్న ఈ తరుణంలో క్రీస్తు బోధనలే మనకు సరైన దారి చూపుతా యని స్పష్టం చేశారు. శాంతియుత జీవనమే క్రిస్మస్ మనకు ఇచ్చే దివ్య సందేశం అని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ శాంతి, సంతోషం, త్యాగం, ప్రేమ, కరుణకు తార్కాణంగా సాగిన క్రీస్తు జీవన గమనం నేటికీ అంద రికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ సజీల, పానుగంటి చైతన్య మాట్లాడుతూ, లోక రక్షకుడు.. సర్వోన్నతుడు.. యేసుక్రీస్తు అని కీర్తించారు.

గుంటిగంగమ్మకు మొక్కుల చెల్లింపు

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తాళ్లూరు మండలం తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామ శివారులో ఉన్న గుంటి గంగ క్షేత్రంలో ఆదివారం భక్తుల కోలాహలం నెలకొంది. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో గుంటి గంగ మూల విరాట్‌ను పట్టు వస్త్రాలతో, పూలమాలలు, బంగారు, వెండి, ఆభరణాలతో అందంగా అలంకరించారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులు అమ్మవారికి మొక్కులు తీర్చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎస్సై బి నరసింహారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ కటకం శెట్టి శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆదివారం ఒక్క రోజు 7,710 రూపాయల ఆదాయం లభించినట్లు దేవాదాయశాఖ ఉద్యోగి శ్రీనివాసరావు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

సినీ నటి జయచిత్రకు సన్మానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ప్రముఖ సినీనటి 'జయచిత్ర'ను ఈవీవీ యువ కళావాహిని అధ్యక్షులు వెచ్చా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు ఆదివారం ఉదయం ఘనంగా సన్మానించారు. విద్యా నగర్ లోని ఒక ప్రైవేటు అతిథి గృహంలో జరిగిన కార్యక్రమంలో జయచిత్రను వెచ్చ కృష్ణమూర్తి శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సినీ రంగంలో తన అనుభవాలను జయచిత్ర వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవీవీ యువ కళావాహిని సభ్యులు కనకారావు, చిట్టిప్రోలు రఘు, పి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికల అభివృద్ధికి సహకరించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: మానవతా సేవా సంస్థ గుంటూరు వారి ఆధ్వ ర్యంలో ఆదివారం తూర్పు నియోజకవర్గంలోని 4వ వార్డులోని శ్మశాన వాటికలో "పర్యావరణ పరిరక్షణ" కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్మశాన వాటికలో ఉన్న వ్యర్థ పదార్థాలను తొలగించి వివిధ రకాల పూల మొక్కలు, చెట్లు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్మశాన వాటిక మౌలిక అవసరాలు నిమిత్తం విద్యుత్తు నీటి సౌకర్యాలు 10 రోజులలో కల్పిస్తామన్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డు కార్పొరేటర్ షేక్ మహబూబ్, మానవతా సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు ఎన్ రామచంద్రారెడ్డి, పావులూరి రమేష్, ఎన్.రామారావు, వై.రామన్ బాబు పాల్గొన్నారు.

వేళంగిణి మాత స్వరూపం వద్ద ప్రార్థనలు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఏసు క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా ఎంటీఎంసీ పరిధిలోని బ్రహ్మానందపురం వేళంగిణి మాత స్వరూపం ఫౌండర్ గుంటూరు పార్లమెంటు సెల్ కార్యదర్శి బెజ్జం రామకృష్ణారావు(ఆర్కే) ఆధ్వర్యంలో వేళంగిణి మాత స్వరూపం వద్ద ఏసు క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరితాయి. పాపుల కోసం కన్య మరియ గర్భంలో ఏసుక్రీస్తు జన్మించాడని మన పాపాలను తనపై వేసుకుని సిలువ నెక్కిన దేవుడు ఎవరైనా ఉన్నారంటే అది ఒకే ఒక్క ఏసుప్రభు అని చెప్పుకోవాలని అన్నారు. ప్రపంచం మొత్తం కూడా క్రీస్తు యేసును కొనియాడుతున్నారని అన్నారు. శక్తి కలిగిన నాగపట్నం వేళంగిణి మాత స్వరూపం వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ కోలా న్యూమాన్, జాన్ సుందరం, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బెజ్జం జైపాల్, తాడేపల్లి పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కంచర్ల శివప్రసాద్, నాయుడు ప్రసాద్, నాయుడు మధు, షేక్ బాషా, నాయుడు రవి, తిరుమలశెట్టి రాంగోపాల్ వర్మ, తిరుమలశెట్టి సురేంద్ర వర్మ, ఆంద్రా నాగేశ్వరరావు, భార్గవ్ నాయుడు, అక్షయ్ కుమార్, మట్టిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

మరిన్ని సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి మరిన్ని సమాజ సేవా కార్యక్రమాలు చేయాలని డిస్టిక్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో తాడేపల్లి ప్రాతూరు రోడ్డు వద్ద ఉన్న శ్రీ ఫార్చ్యూన్ హోటల్‌లో ఆదివారం రాత్రి రోటరీ కుటుంబ సమేతంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తాళ్ల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి మరిన్ని సమాజానికి చేరువ అయ్యే సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. జిల్లాలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. నిత్యము ప్రజా సేవ చేస్తూ ప్రజలకు చేరువ కావాలని అన్నారు. రోటరీ క్లబ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి మాట్లాడుతూ డిస్టిక్ గవర్నర్ అఫీషియల్ విజిట్ కార్య క్రమం కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్య త్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి కార్యదర్శి కాట్రగడ్డ శివన్నారాయణ, కోశాధికారి శెట్టి రామకృష్ణ, మాజీ అధ్యక్షులు జంగాల వెంకటేష్, మాజీ కార్యదర్శి కిరణ్ పరుచూరి, కేశవరావు శెట్టి, అసిస్టెంట్ గవర్నర్ వెంకటరత్నం, చంద్రఓబులా రెడ్డి, సుకుమార్ రెడ్డి, గోపూర్ నాగ రాజేష్, వేణుగోపాల స్వామి రెడ్డి, శంకర్ శెట్టి రమేష్, దోనే పూడి క్రాంతి కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.